**Registered No. HSE / 49** **[ Price : Rs. 1-05 Piase ]**

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**NO. 5 ] HYDERABAD, FRIDAY, SEPTEMBER 5, 2014**

# ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introuduced in the Andhra Pradesh Legislative Assembly on 5th September, 2014.

## L.A. BILL NO. 5 OF 2014.

## A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS ACT. 1966.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty- fifth Year of the Republic Of India as follows:-

Short title and Commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Act, 2014.

(2) (i) Clause (b) of section 2 shall come into force on such date as the State Government may by notification appoint,

(ii) the rest of the provisions of the Act, shall be deemed to have come into force with effect on and from the 31st July, 2014.

Amendment of section 5. Act 16 of 1966.

2. In the Andhra Pradesh (Agricultural Produce and Live-Stock) Markets Act, 1966 (hereafter referred to as the principal Act), in section 5,-

(a) in sub-section (1),-

(i) in the opening paragraph, for the words, " eighteen members" , the words " nineteen members" shall be substituted;

(ii) in clause (i), for the words, " eleven members" , the words, " twelve members" shall be substituted.

(b) in sub-section (3), for the words, " three years" , the words " two years" shall be substituted.

Addition of new section.

3. After section 37 of the principal Act, the following new section shall be added, namely:-

"Existing members. Vice Chairman and Chairman of the market Committee to cease to hold office.

38. (1) Notwithstanding anything contained in the principal Act, all the members, Vice-Chairman and Chairman of every Market Committee holding office on the commencement of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Act, 2014 shall cease to hold office as such and thereupon it shall be competent for the Government to appoint a person or persons to exercise the powers and perform the functions of the Market Committee until Market Committee is reconstituted in accordance with the provisions of section 5 of the principal Act as amended by this Act..

(2) The person or persons so appointed shall, subject to the control of the Government and to such instructions and directions as may be issued, from time to time, exercise the powers, discharge the duties and perform the functions of the Market Committee and take all such actions as may be required in the interest of the Market Committee.

(3) The Government, may fix the remuneration payable to the person or persons so appointed. The amount of such remuneration and other costs, if any, incurred in the management of the Committee shall be payable from out of the Market Committee Fund.".

Repeal of Ordinance No. 2 of 2014.

4. The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 2014 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

According to section 5(1) of the Andhra Pradesh (Agriculture Produce and Live Stock) Markets Act, 1966, every market committee shall consist of eighteen members and shall be constituted by the Government by notification in the following manner:-

| | | |
|---|---|---|
| (a) | Growers of Agricultural Produce who are small farmers; Growers of Agricultural Produce other than small farmers; Owners of Livestock and products of Livestock | 11 Members |
| (b) | Licensed Traders in the notified area | 3 Members |
| (c) | Presidents or Persons-In-Charge, Primary Agricultural Co-operative Societies or the Cooperative Marketing Societies having their areas of operation within the notified area | 1 Member |
| (d) | The Asst. Director of Agril. Marketing | 1 Member |
| (e) | Assistant Director of Agriculture or Assistant Director of Horticulture or Assistant Director of Animal Husbandry or Assistant Director of Fisheries | 1 Member |
| (f) | Chairperson of the Municipality or the Sarpanch of the Gram Panchayat in whose jurisdiction the office of the Market Committee is located | 1 Member |

Now, the Government have decided to increase the grower members in the Market Committee from the existing 11 members to 12 members and consequentially to increase the Market Committee members from the existing 18 members to 19 members. It is also decided to provide a specific provision for the cessation of offices held by the existing members, Vice-Chairman and Chairman of the Committees as on the date of commencement of the Amendment Act. It has therefore become necessary to amend the said Act suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 2014. (A.P. Ordinance 2 of 2014) was promulgated by the Governor On the 30th July, 2014.

Further, according to sub-section (3) of section 5 of the said Act, the term of office of the members appointed under sub-section (1) shall be three years from the date of appointment.

Now, the Government have decided to reduce this term to two years for giving wider representation of the members of the Agricultural Market Committees. Therefore, it has become necessary to amend the Act suitably.

This Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision

**PRATHIPATI PULLA RAO,**
MINISTER FOR AGRICULTURE, AGRI-PROCESSING,
MARKETING, WAREHOUSING, ANIMAL HUSBANDARY,
DAIRY DEVELOPMENT, FISHERIES,
HORTICULTURE AND SERICULTURE.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause I(2)(i) of the Bill authorizes the Government to issue notification in respect of matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification so issued, which is intended to cover matters mostly of procedural in nature is to he laid on the table of the both the Houses of the State Legislature and will be subject to any modification made by the Legislature.

The above provision of the bill regarding delegated legislation is thus of normal type and is mainly intended to cover matters of procedure.

**PRATHIPATI PULLA RAO,**
MINISTER FOR AGRICULTURE, AGRI-PROCESSING,
MARKETING, WAREHOUSING, ANIMAL HUSBANDARY,
DAIRY DEVELOPMENT, FISHERIES,
HORTICULTURE AND SERICULTURE.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2014, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.-

**PRATHIPATI PULLA RAO,**
MINISTER FOR AGRICULTURE, AGRI-PROCESSING,
MARKETING, WAREHOUSING, ANIMAL HUSBANDARY,
DAIRY DEVELOPMENT, FISHERIES,
HORTICULTURE AND SERICULTURE.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014 సెప్టెంబర్ 5వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2014 లోని 5వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966ను ఇంకనూ సవరించుటకైన బిల్లు

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) చట్టము, 2014 అని పేర్కొన వచ్చును.

(2)(i) 2వ పరిచ్ఛేదపు ఖండము (బి), రాష్ట్రప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేసిన తేదీన అమలులోనికి వచ్చును;

(ii) చట్టపు మిగిలిన నిబంధనలు, 2014 జూలై 31వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి.వచ్చినట్లు భావించవలెను.

5వ పరిచ్ఛేదమునకు సవరణ.
1966లోని 16వ చట్టము

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966యొక్క 5వ పరిచ్ఛేదములో,-

(ఎ) ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(i) ప్రారంభ పేరాలో, "పద్దెనిమిది మంది సభ్యులు" అను పదములకు బదులుగా "పందొమ్మిది మంది సభ్యులు" అను పదములను ఉంచవలెను;

(ii) ఖండము (i)లో "పదకొండు మంది సభ్యులు" అను పదములకు బదులుగా "పన్నెండు మంది సభ్యులు" అను పదములను ఉంచవలెను.

(బి) ఉప-పరిచ్ఛేదము (3)లో, "మూడు సంవత్సరములు" అను పదములకు బదులుగా "రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను;

కొత్త పరిచ్ఛేదమును చేర్చుట.

3. ప్రధాన చట్టములోని 37వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా:-

"మార్కెటు కమిటీ యొక్క ప్రస్తుత సభ్యులు, వైస్-ఛైర్మను, ఛైర్మను పదవులను కోల్పోవుట.

38.(1) ప్రధాన చట్టములో ఏమున్నప్పటికిని, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) చట్టము, 2014 ప్రారంభమైన మీదట ప్రతి మార్కెటు కమిటీలో పదవులను కలిగియున్న అందరు సభ్యులు, వైస్-ఛైర్మను, ఛైర్మన్ అట్టి పదవులను కోల్పోవుదురు. అటు పిమ్మట, ఈ చట్టముచే సవరించబడు ప్రధాన చట్టములోని 5వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి, మార్కెటు కమిటీ తిరిగి ఏర్పాటు చేయబడునంత వరకు, సదరు మార్కెటు కమిటీ అధికారములను వినియోగించుటకు, కృత్యములను నిర్వర్తించుటకు ఒక వ్యక్తిని లేదా వ్యక్తులను నియమించుటకు ప్రభుత్వము సమర్థత కలిగియుండును.

(2) అట్లు నియమింపబడిన వ్యక్తి లేదా వ్యక్తులు ప్రభుత్వ నియంత్రణకు మరియు ఆయాసమయములందు జారీచేయబడు సూచనలు మరియు ఆదేశములకు లోబడి, మార్కెటు కమిటీ అధికారములను వినియోగించవలెను, కర్తవ్యములను నిర్వహించ వలెను మరియు కృత్యములను నిర్వర్తించవలెను మరియు, మార్కెటు కమిటీ హితముల మేరకు అవసరమైనట్టి చర్యలన్నింటిని తీసుకొనవలెను.

(3) అట్లు నియమించబడిన వ్యక్తి లేదా వ్యక్తులకు చెల్లించదగు ప్రతిమూల్యము ను ప్రభుత్వము నిర్ణయించవచ్చును. అట్టి ప్రతిమూల్యము మరియు కమిటీ నిర్వహణలో చేయబడిన ఇతర వ్యయములు ఏవేని ఉన్న యెడల, అవి మార్కెటు కమిటీ నిధి నుండి చెల్లించదగి యుండును.".

2014లోని 2వ అధ్యాదేశము రద్దు.

4. ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) అధ్యాదేశము, 2014 ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 యొక్క 5(1)వ పరిచ్ఛేదము ననుసరించి, ప్రతి మార్కెటు కమిటీ పద్దెనిమిది మంది సభ్యులను కలిగి ఉండవలెను, మరియు ప్రభుత్వముచే అధిసూచన ద్వారా అది ఈ క్రింది విధముగా ఏర్పాటు చేయబడవలెను;-

| | | |
|---|---|---|
| (ఎ) | సన్నకారు రైతులైన వ్యవసాయోత్పత్తిదారులు;<br>సన్నకారు రైతులు కానట్టి వ్యవసాయోత్పత్తిదారులు;<br>జీవధన సొంతదార్లు మరియు జీవధన ఉత్పత్తులు. | పదకొండు మంది సభ్యులు. |
| (బి) | అధిసూచిత ప్రాంతములోని లైసెన్సు పొందిన వ్యాపారులు. | ముగ్గురు సభ్యులు. |
| (సి) | అధిసూచిత ప్రాంతములో తమ కార్యకలాప నిర్వహణ పరిధి కలిగి ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల లేదా సహకార మార్కెటింగు సంఘముల అధ్యక్షులు లేదా పర్సన్స్-ఇన్-ఛార్జిలు. | ఒక సభ్యుడు. |
| (డి) | వ్యవసాయ శాఖమార్కెటింగు సహాయ డైరెక్టరు. | ఒక సభ్యుడు. |
| (ఇ) | వ్యవసాయ శాఖ సహాయ డైరెక్టరు లేదా ఉద్యానవనముల శాఖ సహాయ డైరెక్టరు లేదా పశు సంవర్ధక శాఖ సహాయ డైరెక్టరు లేదా మత్స్య శాఖ సహాయ డైరెక్టరు. | ఒక సభ్యుడు. |
| (ఎఫ్) | మార్కెటు కమిటీ కార్యాలయం ఉన్నచోటుపై అధికారితను కలిగియున్న పురపాలిక చైర్-పర్సను లేదా గ్రామ పంచాయితీ సర్పంచు. | ఒక సభ్యుడు. |

ఇప్పుడు, ప్రభుత్వము, మార్కెటు కమిటీలో ప్రస్తుతమున్న ఉత్పత్తిదారులు 11 మంది సభ్యుల నుండి 12 మంది సభ్యులకు పెంచాలని నిర్ణయించింది. తదనుసారంగా, మార్కెటు కమిటీలో ప్రస్తుతమున్న 18 మంది సభ్యుల నుండి 19 మంది సభ్యులకు పెంచవలసి ఉన్నది. సవరణ చట్టము ప్రారంభపు తేదీ నాటికి ఉన్న కమిటీల యొక్క సభ్యులు, వైస్-ఛైర్మను మరియు ఛైర్మను కలిగి ఉన్న పదవులను విరమించు నిమిత్తము ఒక ప్రత్యేక నిబంధనను తీసుకురావలెనని కూడా నిర్ణయించడమైనది. అందుచేత సదరు చట్టమును తగువిధంగా సవరించవలసిన అవసరం ఏర్పడింది.

రాష్ట్ర శాసనమండలి అధివేశనావసానమై అప్పట్లో సమావేశములో లేనందుననూ, పై నిర్ణయమును వెంటనే అమలుపరచాలని నిర్ణయించినందుననూ, గవర్నరు, 2014, జూలై 30వ తేదీన ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) అధ్యాదేశము, 2014 (2014లోని 2వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీచేశారు.

అంతేకాక, సదరు చట్టపు 5వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (3) ననుసరించి, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన సభ్యుల పదవీ కాలము నియామకపు తేదీ నుండి మూడు సంవత్సరములుగా ఉండవలెను.

ఇపుడు ప్రభుత్వము, వ్యవసాయ మార్కెటు కమిటీల యొక్క సభ్యులకు విస్తృత ప్రాతినిధ్యము కల్పించేందుకు ఈ పదవీ కాలాన్ని రెండు సంవత్సరములకు తగ్గించాలని నిర్ణయించింది. అందుచేత సదరు చట్టాన్ని తగురీతిగా సవరించవలసిన అవసరం ఏర్పడింది.

ఈ బిల్లు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు మరియు పైన పేర్కొన్న నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

ప్రత్తిపాటి పుల్లారావు

వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగు, మార్కెటింగు,
గిడ్డంగులు, పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ,
ఉద్యానవనం, పట్టుపరిశ్రమల శాఖమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ.

బిల్లులోని ఖండము 1(2)(i), దానిలో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనను జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి, ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

ఆ విధముగా జారీచేయబడిన అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినదే. దానిని రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయసదనముల సమక్షమున ఉంచవలెను. మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణ మైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినది.

**ప్రత్తిపాటి పుల్లారావు**
వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగు, మార్కెటింగు,
గిడ్డంగులు, పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ,
ఉద్యానవనం, పట్టుపరిశ్రమల శాఖమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు, 2014ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**ప్రత్తిపాటి పుల్లారావు**
వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగు, మార్కెటింగు,
గిడ్డంగులు, పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ,
ఉద్యానవనం, పట్టుపరిశ్రమల శాఖమంత్రి.

**కె.సత్యనారాయణ రావు**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌చార్జ్)

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, HYDERABAD.